ప్రజాశక్తి

మంగళవారం 12 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

యూరియా...ఇవ్వండయ్యా!

- క్యూలో బారులు తీరుతున్న రైతులు
- అరకొరగానే సరఫరా
- ఖరీఫ్‌లో సరిగా అందని ఎరువులు
- ఎకరాకు 45 కిలోల బస్తాకు రైతులు డిమాండ్
- 22.5 కిలోలతో సరిపెట్టాలంటున్న అధికారులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో యూరియా (నత్రజని) ఎరువుల లభ్యత తీవ్ర సమస్యగా మారింది. దీనికోసం సొసైటీల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. గంటలకొద్దీ క్యూలో నిలబడినా సరిపడా యూరియా ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. అవసరమైన మేరకు అందించకపోతే వరి దుబ్బుతో దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఘంటసాల మండలం కొత్తపల్లి పిఎసిఎస్‌కు శనివారం 20 టన్నుల 250 కిలోల (45 కిలోల బ్యాగులు 450) యూరియాను ప్రభుత్వం సరఫరా చేసింది. దీంతో యూనియా కోసం సొసైటీ పరిధిలోని కొత్తపల్లి, తాడేపల్లి, ఘంటసాలపాలెం రైతులు సొసైటీ వద్ద బారులు తీరారు. ఎకరాకు 45 కిలోల బ్యాగ్ ఒకటి చొప్పున ఇవ్వాలని రైతులు కోరారు. పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌లను పరిశీలించి ఎకరాకు 22.5 కిలోల చొప్పున రెండెకరాలకు ఒక బ్యాగ్ మాత్రమే అందించారు. సాయంత్రం ఐదు గంటల వరకు పడిగాపులు పడినా మరో 40 మంది రైతులకు పరిమిత స్థాయిలో కూడా యూరియా అందక వెనుదిరిగారు. ఈ సొసైటీ పరిధిలోని మూడు గ్రామాల్లో 1500 ఎకరాల ఆయకట్టు ఉంది. రెండెకరాలకు 45 కిలోల బస్తా పంపిణీ చేసినా 750 బస్తాలు అవసరం. ఇక్కడ అవసరమైన మొత్తంలోనూ 300 బస్తాలు తక్కువగా సరఫరా చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సొసైటీల వద్దా ఇదే పరిస్థితి నెలకొంది. అవసరమైన మొత్తంలో యూరియా బస్తాలు అందుబాటులోకి రాకపోవడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.

కీలక దశలో యూరియా సమస్య

కృష్ణాజిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం లక్షా 67 వేల 667 హెక్టార్లు. అయితే ఇప్పటి వరకు లక్షా 17 వేల 44 హెక్టార్లలో వివిధ పంటలు సాగు

(మిగతా 2లో)

మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం పిఎసిఎస్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

పిఎసిఎస్‌ల వద్ద నిరసనలు

యూరియా కోసం రైతులు, కౌలు రైతులు సోమవారం నిరసనలకు దిగారు. కృష్ణాజిల్లాలో పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్‌లు) వద్ద ఆందోళన చేపట్టారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం, గుడ్లవల్లేరు మండలం కవుతరం, పెడన మండలం నందిగామ, పెనుమల్లి గ్రామాలతోపాటు మండల కేంద్రాలైన మోపిదేవి, ఉంగుటూరు పిఎసిఎస్‌ల వద్ద రైతులు నిరసన తెలిపారు. దీంతో మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం పిఎసిఎస్ వద్ద పోలీసుల పహారా మధ్య యూరియా పంపిణీ చేశారు. పలు పిఎసిఎస్‌ల వద్ద బారులు తీరారు. కొన్నిచోట్ల పాస్ పుస్తకాలు, గుర్తింపు కార్డులు కావాలని అడగడంతో రైతులు ఆగ్రహించారు. దీంతో వ్యవసాయాధికారులు జోక్యం చేసుకుని త్వరలో అవసరం మేరకు అందిస్తామని హామీ ఇచ్చారు. (పూర్తి వివరాలు లోపలి పేజీలో)

మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు అంబులెన్స్ నమూనా తాళం అందిస్తున్న ఎస్‌బిఐ డిజిఎం సీతాక్షి సింగ్, చిత్రంలో కార్మిక శాఖ కార్యదర్శి శేషగిరిబాబు, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహనరావు తదితరులు

కొత్తగా 7 ఇఎస్ఐ ఆస్పత్రులు, 96 డిస్పెన్సరీలు

మంత్రి వాసంశెట్టి శుభాష్

గుణదల ఆస్పత్రిలో అంబులెన్స్‌లు ప్రారంభం

వార్త మెయిన్‌లో

బిరబిరా కృష్ణమ్మ...

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ జలాశయాలు నిండుకుండల్లా మారిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల గేట్లు ఎత్తి మిగులు జలాలు దిగువకు విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. పై నుంచి వస్తున్న వరదనీటితోపాటు తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా సహా ఎన్‌టిఆర్ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా సోమవారం ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరిగింది. ఉదయం 90 వేల క్యూసెక్కులు ప్రవాహం ఉండగా, సాయంత్రానికి 1,08,232 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో కొనసాగింది. రాత్రికి 1,44,856 క్యూసెక్కులకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బ్యారేజీ 70 గేట్లలో 45 గేట్లను మూడు అడుగులు, 25 గేట్లను రెండడుగుల మేర ఎత్తి 1,28,375 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. కృష్ణాడెల్టా తూర్పు ప్రధాన కాల్వకు 9,874 క్యూసెక్కులు, కష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 6,407 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తం 16,481 క్యూసెక్కుల నీటిని సాగు, తాగునీటి కోసం కాల్వలకు వదిలారు.

కంచికచర్ల మండలం పరిటాల చెరువు లో వజ్రాల కోసం వెతుకుతున్న జనం

కొనసాగుతున్న వజ్రాల వేట

పరిటాలకు వస్తున్న జనం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల చెరువు, పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం జనం వెతుకులాట కొనసాగుతోంది. వర్షాలు పడుతుండటంతో వజ్రాలు దొరుకుతాయనే ఆశతో సుదూర ప్రాంతాల నుంచి జనం వస్తున్నారు. పరిటాల చెరువుతోపాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాలు ఉంటాయని ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు అన్వేషణ చేస్తున్నారు. వర్షాలు ప్రారంభమైన తొలినాళ్లలో ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లపై వజ్రాలు, రంగు రాళ్ల అన్వేషించేందుకు పలువురు వస్తుంటారు. చెరువు పూడికతీత సందర్భాల్లో కూడా వజ్రాల వేట

(మిగతా 2లో)

విమానాశ్రయ బాధితులపై శీతకన్ను

- పదేళ్లయినా అందని న్యాయం
- ప్రత్యామ్నాయ స్థలంలో ఇళ్లు నిర్మించని ప్రభుత్వం
- అద్దె బకాయిలూ చెల్లించని వైనం
- రైతులకు కోట్లలో కౌలు బకాయిలు
- రాజధానిలో ప్రత్యామ్నాయ ప్లాట్లు ఎక్కడో తెలియని దుస్థితి

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణ కోసం తమ భూములను, ఇళ్లు, ఇళ్ల స్థలాలను త్యాగం చేసిన ర్వాసితుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోంది. 2015లో భూములు తీసుకున్న అప్పటి టిడిపి ప్రభుత్వమే మళ్లీ అధికారంలో రావడంతో తమకు న్యాయం జరుగుతుందని బాధితులు ఆశించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైనా వారికి న్యాయం జరగలేదు. దీంతో నిర్వాసితుల కోసం కేటాయించిన భూమి ముళ్లపొదలతో చిట్టడవిని తలపిస్తోంది.

పొలాలు కోల్పోయిన రైతులు కౌలు, రాజధాని ప్రాంతంలో ప్లాట్ల కోసం ఎదురుచూస్తుండగా, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పోగొట్టుకున్న బాధితులు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కింద తమకు రావాల్సిన ప్రత్యామ్నాయ స్థలాలు, ఇళ్ల నిర్మాణం, అప్పటి నుండి ఇవ్వాల్సిన అద్దెల బకాయిల కోసం పదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. విమానాశ్రయ విస్తరణకు కృష్ణాజిల్లా గన్నవరం మండలం అల్లాపురం, దావాజీగూడెం, బుద్ధవరం, అజ్జంపూడి గ్రామాల రైతుల, ప్రజల నుండి భూములు, ఇళ్ల స్థలాలు తీసుకున్నారు. ఉన్న ఇళ్లను తొలగించారు. 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం మొత్తం 700 మంది రైతుల నుండి 830 ఎకరాలను సేకరించింది. అలాగే

దీక్షలు చేస్తున్న నిర్వాసితులు (ఫైల్ ఫొటో)

నాలుగు గ్రామాలకు చెందిన 423 మంది పేదలు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కోల్పోయారు. వీటికి ప్రత్యామ్నాయంగా 700 మంది రైతులకు రాజధాని ప్రాంతంలో వెయ్యి గజాల స్థలాల ప్లాట్లు, కౌలు చెల్లింపునకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అలాగే ఇళ్లు , స్థలాలు కోల్పోయిన వారికి గన్నవరం ప్రాంతంలోనే ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామని వాగ్దానం చేసింది. ఇళ్లు నిర్మించి ఇచ్చే వరకు బాధితులకు అద్దెలు

(మిగతా 2లో)

కొనసాగుతున్న వజ్రాల వేట

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగేది. ఇటీవల వర్షాలు పడిన సందర్భాల్లో మట్టిని తవ్వి వజ్రాలు కోసం వెతుకుతున్నారు. గతంలో కొందరికి పరిటాల ప్రాంతంలో వజ్రాలు దొరికిన విషయం తెలిసిందే. దొరికిన వజ్రాలను కొనుగోలు చేసేందుకు ఇక్కడికి కొందరు వ్యాపారుల ఏజెంట్లు వచ్చి పోతుంటారు. ఏదైనా వజ్రం దొరికితే వెంటనే వ్యాపారులకు చూపి నిర్ధారణకు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. స్వాతంత్ర్యానికి పూర్వం పరిటాల ప్రాంతం నిజాం నవాబు పరిపాలనలో కొనసాగింది. కొద్దికాలం ఏడు గ్రామాలతో పరిటాల ప్రత్యేక పరిగణాగా స్వతంత్ర రాజ్యంగా కూడా కొనసాగింది. అప్పటి నుండి కూడా పరిటాలలో అడపాదడపా వజ్రాలు వేట కొనసాగుతూనే ఉంది. విలువైన వజ్రాలు, రంగురాళ్లు కూడా ఈ ప్రాంతంలో దొరికాయని చారిత్రిక ఆధారాలు చెబుతున్నాయి. తాజాగా ఆదివారం పరిటాలకు చెందిన ఓ వ్యక్తికి రూ.4 కోట్ల విలువైన వజ్రం దొరికినట్లు సోషల్ మీడియాలో వార్త వైరల్ అయ్యింది. అయితే దీనిని గ్రామస్తులుగానీ, పోలీసు అధికారులుగానీ ధృవీకరించలేదు.

యూరియా...ఇవ్వండయ్యా !

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. మొత్తం విస్తీర్ణంలో అత్యధికంగా లక్ష 10 వేల హెక్టార్లలో వరి పంట సాగవుతోంది. వరికి సూటి ఎరువులు వినియోగించాలి. దీనికి 27,486 టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 23,114 టన్నులు అందుబాటులోకి వచ్చిందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఎకరాకు 22.5 కిలోల వినియోగాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అంటున్నారు. అయితే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో పంటల వృద్ధికి ఎక్కువగా యూరియా వినియోగించాల్సి వస్తోందని రైతులు అంటున్నారు. నాట్లు వేసిన 45 రోజులలోపు వరి పంట పిలకలు తొడుగుతుంది. మొదటి దఫా నాట్లు వేసిన వారం రోజుల్లోపు ఇతర ఎరువులతోపాటు నత్రజనిని తగిన మోతాదులో అందించాలి. వాతావరణ పరిస్థితులు, నేల స్వభావాన్ని అనుసరించి ఎకరాకు 30 కిలోల నుంచి 45 కిలోల వరకు యూరియా అవసరం. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో నాట్లు వేసిన 35 రోజుల దశలోనూ యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈనేపథ్యంలో వరిలో దుబ్బుచేత తగ్గి పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు వాపోతున్నారు.

22.5 కిలోలే వినియోగించాలి

ఎస్.మనోహరరావు, కృష్ణాజిల్లా వ్యవసాయాధికారి

యూరియాను అధికంగా వినియోగిస్తే పంటలకు చీడపీడలు అశిస్తాయి. వ్యవసాయశాఖ అధికారులు చేసిన సిఫార్సు మేరకే రైతులు యూరియాను వినియోగించాలి. మొదటి దఫా ఎకరాకు 22.5 కిలోలు మాత్రమే వరికి అందించాలి.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కందుకూరు

O.S.No.19/2024

Between:
వల్లభుని నాగేశ్వరరావు .....వాది
మరియు
ఉప్పలపాటి వెంకట హరిప్రసాద్‌రాజు ...ప్రతివాది

To
ఉప్పలపాటి వెంకట హరిప్రసాద్ రాజు
తండ్రి : వెంకట నరసింహరాజు
నివాసం : బొమ్మరిల్లు గ్రాండ్, 1st ఫ్లోర్, లోటస్ లాండ్‌మార్క్, అల్లూరి సీతారామరాజు పార్క్ ఎదురుగ,అయోధ్యనగర్, విజయవాడ, N.T.R.జిల్లా

పై నంబరు గల దావాను వాది మీకు వ్యతిరేకముగా మీపై దాఖలు చేసియున్నాడు. పై దావానందు కోర్టువారి ఆర్డరు మేరకు మీకు ఎన్నిమార్లు దావాసమన్లు పంపించినను మీరు తీసుకొనక తప్పించుకు తిరుగుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా తేది. 04-09-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా వున్నందున, మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారాగాని పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినదని తెలియపరచడమైనది. లేని యెడల మీ పరోక్షమునందు దావా విచారించి తీర్మాణించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 04-09-2025

ఇట్లు
సిహెచ్ నాగరాజు
న్యాయవాది, జిల్లా కోర్టు ఎదురు
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కందుకూరు.

O.S.No.18/2024.

Between:
పాలకుర్తి శ్రీనివాసరావు .....వాది
మరియు
ఉప్పలపాటి వెంకట హరి ప్రసాద్‌రాజు .... ప్రతివాది

To
ఉప్పలపాటి వెంకట హరిప్రసాద్‌రాజు,
తండ్రి వెంకట నరసింహ రాజు.
నివాసం : బొమ్మరిల్లు గ్రాండ్, 1st ఫ్లోర్, లోటస్ ల్యాండ్ మార్క్, అల్లూరి సీతారామరాజుపార్క్ ఎదురుగ, అయోధ్యనగర్, విజయవాడ, N.T.R. జిల్లా

పై నెంబరు గల దావాను వాది మీకు వ్యతిరేకముగా కందుకూరు. సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు దాఖలు చేసియున్నారు ఈ దావానందు కోర్టు వారి ఆర్డరు మేరకు ఎన్నిసార్లు దావాసమనులు పంపించినప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా తప్పుకు తిరుగుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా తేది.28-08-2025న ఉదయం 10.30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినదని తెలియపరచటమైనది. లేని యెడల మీపరోక్షమునందు దావావిచారించి తీర్మానించబడునని తెలియచేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరక //

వాయిదా తేది : 28-08-2025

ఇట్లు
సిహెచ్ నాగరాజు
న్యాయవాది, జిల్లా కోర్టు ఎదురు
ఒంగోలు, ప్రకాశం జిల్లా

పొక్లయినర్లతో ఇళ్లు కూల్చివేస్తున్న దృశ్యం (ఫైల్)

విమానాశ్రయ బాధితులపై శీతకన్ను

(మొదటి పేజీ తరువాయి)

చెల్లిస్తామని భరోసా ఇచ్చింది. కానీ పదేళ్లయినా భూములు కోల్పోయిన రైతులకు రాజధాని అమరావతిలో స్థలాలు చూపడంగానీ, కౌలు చెల్లించడంగానీ చేయడంలేదు. విమానాశ్రయ విస్తరణలో నాలుగు గ్రామాలకు చెందిన 423 మంది ఇళ్ల స్థలాలు, ఇళ్లు కోల్పోయారు. వారందరికీ ప్రత్యామ్నాయంగా స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించేందుకు దావాజీగూడెంలో 49 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద వారికి పక్కా ఇళ్లు నిర్మించడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పింది. కానీ బాధితులకు న్యాయం చేయలేకపోయింది. గత వైసిపి ప్రభుత్వం నిర్వాసితులకు స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించింది. కోటి రూపాయలతో రోడ్లు కూడా వేసింది. అయితే పక్కా ఇళ్లు మాత్రం కట్టలేదు. మంచినీరు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. అదేమంటే ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో పెద్దఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, దీనిపై పున:పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటామని అప్పట్లో జిల్లాస్థాయి అధికారులు చెప్పారు. దీంతో నిర్వాసితుల కథ మళ్లీ మొదటికొచ్చింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైనా తమకు న్యాయం చేస్తుందని బాధితులు ఆశించారు. పునరావాస కాలనీలో ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలని బాధితులు విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. పలుసార్లు ఎంఎల్ఏ యార్లగడ్డ వెంకట్రావును కలిసి విన్నవించారు. అయితే ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని నిర్వాసితులు విమర్శిస్తున్నారు. దీంతో తమకు రూ.50 కోట్లు కేటాయిస్తే తామే ఇళ్లు నిర్మించుకుంటామని అధికారులకు విన్నవించారు. అలాగే మౌలిక వసతులకు మరో రూ.50 కోట్లు కేటాయించాలని కోరారు. అయితే కూటమి ప్రభుత్వం నిర్వాసితుల, రైతుల సమస్యలను, పట్టించుకోవడంలేదు. దీంతో ప్రభుత్వం నిర్వాసితుల కోసం దావాజీగూడెంలో కేటాయించిన 49 ఎకరాల భూమిలో రిజిస్ట్రేషన్ పట్టాలున్నా ప్రయోజనం లేకుండాపోయింది. బాధితులు ఆ భూమిలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోడ్లు లేక, ఆ స్థలం చెట్లతో చిట్టడవిని తలపిస్తుండడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో నిర్వాసితులు ఉన్నారు. నిర్వాసితుల్లో 95 శాతం మంది దళితులు, బలహీనవర్గాలకు చెందిన వారే ఉన్నారు. ఇళ్లు కోల్పోయి అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. గతంలో ఐదుసార్లు అద్దె చెల్లించిన ప్రభుత్వం... ఆ తర్వాత ఏళ్ల తరబడి ఎగనామం పెట్టింది. దీంతో అద్దెలు కట్టలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద కనీసం సెంటు భూమి కూడా పోనివారికి అక్రమంగా స్థలాలు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలున్నాయి. రెవెన్యూ అధికారులు వేలకు వేలు డబ్బులు తీసుకుని అక్రమంగా పట్టాలు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిలో వైసిపి నాయకులు ఎక్కువ మంది ఉన్నారని చెబుతున్నారు.

పక్కా గృహాలు కట్టించాలి : యేసు రత్నం

ప్రభుత్వం పునరావాసం కల్పించకపోవడంతో గ్రామంలో రోడ్డు పక్కన పాకలు వేసుకుని ఉంటున్నాం. నాలుగు నెలలపాటు ఆందోళన చేశాం. కలెక్టర్, రాష్ట్ర కార్యాలయాల వద్ద ధర్నాలు చేశాం. ఏ ఒక్కరి నుంచీ స్పందన లేదు. దీంతో వ్యవసాయ పనులు, భవన నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద మాకు కేటాయించిన స్థలంలో పక్కా ఇళ్లు నిర్మించాలి.

భూమికి హక్కులు కల్పించాలి : సుధాకర్

అల్లాపురం, దావాజీగూడెం, బుద్ధవరం గ్రామాల్లో 423 మంది ఇళ్లు, స్థలాలు కోల్పోయారు. విస్తరణ పేరుతో హడావుడిగా మా ఇళ్లు కూల్చివేశారు. పదేళ్లయినా స్థలాలు అప్పగించలేదు. కనీసం ఇంటికి రూ.15 లక్షలు ఇవ్వాలని అడిగాం. నిర్వాసితుల పునరావాస చట్టం ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి. భూమి హక్కులు కల్పించాలి. స్థలాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు చెబుతున్నా వాటిపై ఏ విధమైన హక్కులు కల్పించలేదు. ఇప్పటికీ మా స్థలం ఎక్కడుందో కూడా మాకు తెలియదు. ఏళ్లు గడుస్తున్నా నిర్వాసితుల గోడు పట్టించుకునే నాధుడు లేడు. మా బతుకులు రోడ్డు పాలయ్యాయి.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

మల్లంపల్లి ఆంజనేయులు, సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి

విమానాశ్రయ విస్తరణ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద కేటాయించిన స్థలాల్లో కూడా అక్రమాలు జరిగాయి. వాటిని కూడా వెలికితీయాలి. అర్హులకు పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలి. నిర్వాసితుల పక్షాన ఇప్పటికే అనేకసార్లు ఆందోళనలు చేపట్టాం. బాధితులకు సిపిఎం అండగా ఉంటుంది.

IN THE HONOURABLE COURT OF THE XIII ADDL.DISTRICT JUDGE - CUM- CHAIRMAN, MACT, AT GAJUWAKA
M.O.P.No. 469/2024

Between:
Talasila Anil Kumar & others ... Petitioners
And:
M.Jaya Raju & another ... Respondents

NOTICE

To.
R-1: Mundru Jaya Raju S/o Ramaswamy, Hindu, Aged 54 years, D.No.33/3, Rivas Kalava, Purushotham Nagar, Prasadampadu, Vijayawada, Krishna District-08. Owner-Cum- Driver of the Lorry bearing No. AP 16 TX 7199.

Please take notice that the above named petitioner filed the above M.O.P. against you for claiming compensation and the matter was coming for your appearance and stands posted to **29.08.2025** on that day your personally or through Advocate attend before the Hon'ble Court at **10.30 A.M** failing which, the Honourable Court is decided under the Court of Law.

K.V.BRAHMAM
PRAMUKH
Advocates
Gajuwaka.
Cell. 9290457610

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీం పట్నం నికి చెందిన నంబూరు నాగమల్లేశ్వరరావు గారి వారి స్వార్జితపు సొమ్ముతో 9.12.1998. న తాళ్లపల్లి :రామదాసు గారి కుమారుడు తాళ్లపల్లి :సుబ్బారావు గారి వద్ద నుండి క్రయం పొంది ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ వారి ఆఫీసులో 1 వ పుస్తకం దాఖలు నెంబర్ 3296/98 గా రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు రిత్య ఇబ్రహీంపట్నం గ్రామ సర్వేనెంబర్ 238 లో గల దాఖల చ. గ.121.7 లు ఆస్తి నా తండ్రి గారికి సంక్రమించి ఉన్నది. అప్పటినుండి మా తండ్రి గారి స్వాధీనంలో ఉన్న స్థిరాస్తికి సంబంధించిన లింకు దస్తావేజు నెంబర్ 699/1994 లో గల లింకు దస్తావేజు ఇబ్రహీంపట్నం గ్రామ సెంటర్ కు వెళ్లి జిరాక్స్ తీసుకుని వచ్చే దారిలో ఒరిజినల్ లింక్ దస్తావేజులు పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ నెంబర్ కు సంప్రదించగలరు

నంబూరి: రవికుమార్ S/o నాగమల్లేశ్వరరావు, డోర్ నెంబర్ 2-13/4, ఇబ్రహీంపట్నం ఏ కాలనీ సెంటర్, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ 521456. ఫోన్: 8019119531

తిరువూరు నగర పంచాయతీ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఓ.సి నెం.679/2016/ఇ1, **తేది 11-08-2025.**

తిరువూరు నగర పంచాయతీ (బి.పి.యస్-2019 & ఎల్.ఆర్.యస్-2020) బి.పి.యస్ నిధుల నుండి సి.సి రోడ్డు, సి.సి డ్రెయిన్లు, కల్వర్టు మరియు వాటర్ సప్లయి పైపులైను నిర్మాణము పనులు చేయుటకు టెండర్లు పిలువడమైనది.
1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 12-08-2025, సాయంత్రం గం 4:00
2) బిడ్ స్వీకరణకు అఖరి తేది : 26-08-2025, సాయంత్రం గం 4:00
కావున పై పనులు పూర్తి వివరములకు మరియు డౌన్‌లోడ్‌కు www.tender.apeprocurement.gov.in చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

సం/- కమీషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

BEFORE THE HON'BLE CHAIRMAN ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-1ST ADDITIONAL DISTRICT JUDGE AT: ADILABAD.
M.V.O.P.No. 192/2024

Between:-
Chole Swamy Krishna ...Petitioner/Petitioner
// AND //
Shaik Masthan Vali & others ...Respondents/ Respondents

To
2. Shaik Karimulla S/o. Shaik Mastan Vali, Age: 25 years Owner of Bolero Pick up vehicle bearing No. AP39 TZ 1979, R/o H.No.1-1-201, Raavi Chettu Centre V.D. Puram Vijayawada Urban NTR District, A.P. 520012.
(Respondent No.2)

Take notice, that the petitioner herein filed the above M.V.O.P. against of you for claiming compensation under M.V Act. notice was sent to your address but it was returned un-served and now the above case is posted on 21.08.2025 for your appearance.

Hence you are hereby directed to appear before this Court on 21.08.2025 at about 10:30 A.M. in persons or through Advocate duly instructed to answer all material questions, otherwise the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
KENDRE RAMESH
Advocate, Adilabad Telangana State,
Cell: 9440095619, 7013110247
Place: Adilabad
Date: 11.08.2025

BEFORE THE HON'BLE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-1ST ADDITIONAL DISTRICT JUDGE AT: ADILABAD.
M.V.O.P.No. 192/2024

Between:-
Chole Swamy Krishna ...Petitioner/Petitioner
// AND //
Shaik Masthan Vali & others ...Respondents/ Respondents

To
1. Shaik Mastan Vali, S/o Nazeer, Age: 45 years, Occ: Driver of Bolero Pick up vehicle bearing No. AP39 TZ 1979, R/o H.No.1-313/A, Laxmipuram (V) Tiruvuru Mandal: Dist: Krishna A.P. 521235.
(Respondent No.1)

Take notice, that the petitioner herein filed the above M.V.O.P. against of you for claiming compensation under M.V Act. notice was sent to your address but it was returned un-served and now the above case is posted on 21.08.2025 for your appearance.

Hence you are hereby directed to appear before this Court on **21.08.2025** at about **10:30** A.M. in persons or through Advocate duly instructed to answer all material questions, otherwise the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
KENDRE RAMESH
Advocate, Adilabad Telangana State,
Cell: 9440095619, 7013110247
Place: Adilabad
Date: 11.08.2025

గుడ్లవల్లేరు మండలంలో...

పెడనలో...

ఉంగుటూరులో...

యూరియా కోసం రైతుల ఆందోళన

యూరియా అందించాలని కోరుతూ కృష్ణాజిల్లాలో పలుచోట్ల రైతులు, కౌలు రైతులు పిఎసిఎస్‌ల వద్ద సోమవారం ఆందోళనలు చేశారు. యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : యూరియా కొరతతో రైతులు ఆందోళన చేస్తున్నారు. మండలంలోని కవుతరం పిఎసిఎస్ గోడౌన్ వద్ద యూరియా కొరతతో సోమవారం ఉదయం ఆందోళన చేపట్టారు. ఎకరాకు యూరియా అర కట్ట మాత్రమే రైతులకు అందించడంతో రైతులు ఆందోళనకు దిగారు. పిఎసిఎస్ పరిధిలో 170 టన్నుల యూరియా రైతులకు అందాల్సి ఉండగా కేవలం 70 టన్నుల మాత్రమే చేరాయని సీఈఓ భరత్ వివరించారు. తమ సొసైటీ పరిధిలో కవుతరం, శేరీదగ్గుమిల్లి, తాడిచర్ల, పసుభొట్లపాలెం, గ్రామాల రైతులకు ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో 50 టన్నులు రాగా సోమవారం 20 టన్నుల యూరియా చేరగా ఎకరాకు అర కట్ట యూరియా అందిస్తున్నట్లు సీఈఓ తెలిపారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : మోపిదేవి మండల కేంద్రమైన మోపిదేవి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పిఎసిఎస్ కు యూరియా వచ్చిందని సమాచారంతో రైతులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గత 20 రోజుల నుంచి యూరియా కొరత కారణంగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మోపిదేవి సొసైటీ ఇవ్వడానికి 400 యూరియా కట్టలు వచ్చాయని తెలియగానే రైతులు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం ఎదురు చూశారు. కాగా ఆ యూరియా కొంతమంది రైతులు వరకే రావడంతో మిగతా రైతులు నిరుత్సాహత వ్యక్తం చేశారు. అదేవిధంగా మోపిదేవి మండల ంలో పది సొసైటీలు ఉండగా, కోసూరు వారి పాలెం అవనిగడ్డ బ్రాంచ్ కింద ఉండగా, పెదప్రోలు చల్లపల్లి బ్రాంచ్ కింద ఉంది. మిగతా ఎనిమిది సొసైటీలు మోపిదేవి బ్రాంచ్ కింద ఉన్నాయి. అయితే ఆరు సొసైటీలకు యూరియా ఇప్పటివరకు రాగా రెండు సొసైటీలకు ఇంతవరకు యూరియా రాలేదు. మండల పరిధిలోని నాగయ్య తిప్ప, మేరకనపల్లి సొసైటీలకు ఇంతవరకు యూరియా రాకపోవడంతో అక్కడ రైతులు గగ్గోలు పెడుతున్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్** : పెడన మండలం నందిగామ, పెనుమల్లి గ్రామాలలో యూరియా కోసం రైతులు ఆందోళన చేశారు. యూరియా బస్తాల కోసం సొసైటీ వద్ద పడి గాపులు పడుతున్న రైతులను నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : మండల కేంద్రంలోని ఉంగుటూరు పిఎసిఎస్‌లో ఎరువుల కోసం సోమవారం ఆందోళన కు దిగారు. సకాలంలో ఎరువులు వేయకపోతే పంట ఏ విధంగా పండుతుందని, ఎవులు కావాలని సొసైటీ కి వెళితే పాస్ పుస్తకాలు, గుర్తింపు కార్డులు కావాలని అడుగుతున్నారని ఏ విధమైన గుర్తింపు కార్డులు ఇవ్వలేదని, తాము ఎక్కడ నుంచి తేవాలని కౌలు రైతులు సొసైటీ కార్యదర్శి ఏసుబాబును నిలదీశారు. అందరికీ యూరియా ను సరఫరా చేయాల్సిందే అని ఆందోళన చేశారు. యూరియా కొరతను ఎప్పటికి పరిష్కారం చేస్తారని గట్టిగా నిలదీయడంతో మండల వ్యవసాయశాఖ అధికారి జి రమేష్ జోఖ్యం చేసుకొని పేర్లు నమోదు చేసుకొని మూడు రోజుల్లో వరస క్రమంలో యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఎరువులు కొరతను ఆసరాగా చేసుకొని కొంతమంది ప్రైవేట్ షాపు యజమానులు అత్యధిక ధరలకు ఎరువులను విక్రయించడంతో పాటుగా కాంప్లెక్స్ ఎరువులు, జింక్ కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని రైతులను ఇబ్బంది పెడుతున్నారని, దీనిని నిలువరించాలన్నారు. రైతులందరికీ ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులు, కౌలు రైతులతో కలసి మండల వ్యవసాయ శాఖ అధికారికి జి రమేష్ , తహసీల్దార్ జి విమలా కుమారికి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రవి, బలరాం, శ్రీను, తదితర రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు. **ప్రజాశకి- మచిలీపట్నంరూరల్** : మచిలీపట్నం మండలం బుద్దాలపాలెం గ్రామంలో రైతులు యూరియా కోసం పిఏ సి ఎస్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఓవైపు ఇప్పటికే ఆలస్యమైన వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులు మరోవైపు యూరియా బస్తాలు సరిపడా అందక నానా తంటాలు పడుతున్నారు. ఈ పి ఏ సి ఎస్ పరిధిలో బుద్దాలపాలెం, బొర్రపోతుపాలెం గ్రామాల రైతులు ఉండగా దీని పరిధిలో లేని పొట్లపాలెం, కాకర్లమూడి రైతులకు యూరియా సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్థానిక రైతులకు ఒక్కొక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. చివరకు పోలీసుల పహారా మధ్య పంపిణీ చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

మృతుడు దొప్పల సురేష్

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పెద్ద ఆవుట పల్లిలోని లూర్దునగర్‌లో ఉంటూ రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా పనిచేసే దొప్పల సురేష్ (39) సోమవారం ఉదయం తన ఇంటి లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్థిక సమస్యల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకొని చనిపోయారని సురేష్ భార్య తెలిపింది. భార్య ఇచ్చిన ఫిర్యాదుపై అనుమాస్పద మృతి కింద కేసు నమోదు చేశామని, శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఆత్కూరు ఎస్సై చావా సురేష్ వివరించారు. మృతునికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

యువకుడిపై కర్రతో దాడి

దాడిలో గాయపడిన గోపి

ప్రజాశక్తి-గన్నవరం : ఓ వ్యక్తి తాగి భార్యా, పిల్లలను కొడుతుంటే అడ్డుపడి సర్దుబాటు చేసిన యువకుడిపై కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన సోమ వారం మండలంలోని సూరంపల్లి లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కే.తిరుపతిరావు అనే వ్యక్తి మద్యం తాగి భార్యా పిల్లలను కొడుతున్నాడు. ఈ విషయం గమనించిన గోపి అనే యువకుడు మధ్యలో వెళ్లి పరిస్థితిని సర్దుబాటు చేశాడు. తిరుపతి రావుని వారించాడు. దీంతో అతను గోపిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశాడు. చుట్టుపక్కల వరకు వచ్చి సర్దుబాటు చేయడంతో ఎవరికి వారు వెళ్లిపోయారు. అయితే గోపి పంచాయతీ ఆఫీసు పక్కనే ఉన్న బెల్ట్ షాపు ముందు కూర్చుని ఉండగా వెనుక నుండి వచ్చిన తిరుపతిరావు కర్రతో అతని తలపై బలంగా కొట్టడంతో పగిలి అపస్మాక స్థితిలోకి వెళ్లిపోయాడు. కొట్టిన తిరుపతిరావు పరారయ్యాడు. చుట్టుపక్కల వారు వెంటనే గోపీని వాహనంలో చిన్న అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు తమ వల్ల కాదని వెంటనే విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్ళమని చెప్పడంతో అతన్ని అక్కడికి తీసుకువెళ్లారు. క్షతగాత్రుడు పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వైద్యులు చెప్పారు. గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సూరంపల్లి పంచాయతీ ఆఫీస్ పక్కనే మద్యం బెల్ట్ షాపుతో పాటు, బొమ్మ బొరుసు, పేకాట వంటి కార్యక్రమాలు కూడా కొనసాగిస్తున్నట్లుగా గ్రామస్తులు చెప్తున్నారు. ఈ విషయం తెలిసినా ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసులు కానీ పట్టించుకోవడంలేదని మహిళలు అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక దష్టి సారించాలని కోరుతున్నారు.

టీషర్టులతో రెడ్‌క్రాస్ వాలంటీర్లు

రెడ్‌క్రాస్ వాలంటీర్లకు టీషర్టులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 100 మందికి టీ షర్ట్ లు క్యాపులు పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. డిగ్రీ కళాశాలకు చెందిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 50 మందిని మచిలీపట్నం కలెక్టరేట్ పెరేడులో 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పంపామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ యూనిట్ నుండి వాలంటీర్లకు టీ షర్టు క్యాపులు అందించారన్నారు. ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలా ప్రతిస్పందించాలని, మారుతున్న వాతావరణ మార్పులకు కారణమైన అంశాల నుండి ఎలా రక్షించుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలన నీటి గాలి కాలుష్యం నియంత్రణ లకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి బవిరి శంకరానంద్, జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ కోఆర్డినేటర్ ఎస్ హరికష్ణ, అవనిగడ్డ సొసైటీ సభ్యులు కొండవీటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో డిఆర్‌ఓ, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్ డి ఓ స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజులతో కలిసి మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో జారీచేసిన సర్క్యులరులు, నోటిఫికేషన్లు, మెమోలు, ఉత్తర్వులు, తదితర డాక్యుమెంట్లు అన్ని రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్) పోర్టల్లో అప్లోడ్ చేయాలని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తుచేశారు. మొన్నటి వరకు రెండవ స్థానంలో ఉన్న కష్ణాజిల్లా నేడు 7వ స్థానానికి పడిపోయిందని, ఇకనైనా అధికారులం దరూ చొరవ తీసుకొని వారి కార్యాలయానికి సంబం ధించిన డాక్యుమెంట్లను వెంటనే అప్లోడ్ చేసి అగ్ర స్థానంలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ డ్వామా, డి ఆర్ డి ఏ, ఐసిడిఎస్ పిడి లు శివ ప్రసాద్, హరిహరనాథ్, ఎం ఎన్ రాణి, డిపిఓ జే అరుణ, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మీకోసంలో 33 ఫిర్యాదులు : ఎస్‌పి

ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దృక్పథంతో మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని పిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 33 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

కృష్ణమాచార్యులకు ఘన నివాళి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని శ్రీ బాలభాను విద్యాలయంలో ఎక్కిరాల కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ బాలబాను విద్యాలయంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 200 మార్కులకుగాను 150 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన భట్రాజు కావ్య, అప్పికట్ల మురళీకష్ణ, వరికూటి శేషుబాబు, బడే నాగ ప్రతాప్ లను దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీ బాలభాను విద్యాలయం చైర్మన్ అద్దేపల్లి బాలచంద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ప్రేమజంట

ప్రజాశక్తి-గన్నవరం : ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ ప్రేమ జంట సోమవారం గన్నవరం పోలీస్ స్టేషన్ కు వచ్చింది. గన్నవరం గౌడ్ పేటకు చెందిన సులోచన దేవి తన కుమార్తె డాక్టర్ తేరా మౌనిక కనిపించడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గన్నవరం ఎస్ఐ శ్రీధర్ దర్యాప్తులో భాగంగా మౌనికకు ఫోన్ చేయగా తాను బట్టు ఋషి అనే యువకుడిని ప్రేమించానని, ఇష్టపూర్వకంగానే ఇంటి నుంచి వెళ్లిపోయినట్లుగా ఆమె చెప్పారు. అయితే తల్లి ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో పోలీస్ స్టేషన్ కు రావాలని ఎస్ఐ ఆదేశించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ మౌనిక ప్రేమించిన (గన్నవరానికి చెందిన) బట్టు ఋషిని ఏలూరు జిల్లాలోని చిన తిరుమలలో పెళ్లి చేసుకుని స్టేషన్ కు వచ్చారు. అయితే సులోచన దేవి తనకు ఇష్టం లేని వాడిని పెళ్లి చేసుకున్న కూతురితో ఇకపై ఎటువంటి సంబంధం లేదని, తాను ఒంటరిగా ఉంటున్న రీత్యా, బట్టు ఋషి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. దీనిపై ఎస్సై స్పందిస్తూ.. ఎవరికి వారు దూరంగా ఉండాలని, ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టినా, ఇళ్లకు వెళ్లినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మౌనిక, బట్టు ఋషి ఇద్దరూ మేజర్ కావడంతో వారికి ఇష్టం వచ్చినట్లుగా పెళ్లి చేసుకోవచ్చని చెప్పారు.

నెలాఖరుకల్లా అందుబాటులోకి భవనాలు

దుర్గగుడి ఈవో శీనానాయక్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఈ నెలాఖరుకు కొత్త లడ్డు తయారీ పోటు, కొత్త అన్న ప్రసాదం భవనం పాక్షికంగా సందర్శకులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని దుర్గగుడి కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మాణంలో ఉన్న ప్రసాదాల తయారీ పోటు, అన్నదానం భవనాలు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని దసరా ఉత్సవాలకు ముందే ఈ రెండు నిర్మాణాలు సిద్ధం చేసుకోవాలని, నిర్మాణ సిబ్బందిని పెంచి త్వరగా పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్ ను ఒప్పించాలని ఈవో పేర్కొన్నారు.దసరా ఉత్సవాల్లో ఈ రెండు భవనాలు కీలకం కానున్నాయని, భక్తుల సేవలో వంద శాతం ఉపయోగించేలా కార్యాచరణ చేయాలని శీనా నాయక్ ఆదేశించారు.ఇదే క్రమంలో రానున్న దసరా ఉత్సవాలు సందర్భంగా ప్రసాదాలు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తు చర్యలు తీసుకోవాలని, వంట పాత్రలు, పొయ్యిలు ముందే పరిశీలన చేసుకొని, అవసరం అయితే కొత్తవి ఏర్పాటు చేయాలని ఈవో వి. కె. శీనానాయక్ ఆదేశించారు.సోమవారం ప్రసాదాల తయారీ, అన్నదానం విభాగాలు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.లడ్డు, పులిహోర ప్రసాదాల తయారీ, అన్న ప్రసాదం తయారీ విధానం గమనించి పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో దేవదాయ సూపరెండెంట్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యం, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న దుర్గగుడి ఇఒ శీనానాయక్

కార్మిక హక్కుల కోసం పోరాడాలి : సిఐటియు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట సిఐటియు మహాసభ స్థానిక విస్సన్నపేట బిల్డింగ్ వర్కర్ యూనియన్ కార్యాలయంలో సోమవారం ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కనీస వేతనం అడుగుతుంటే కనీస వేతన సవరణ చట్టం పేరుతో వేతనాలు తగ్గించి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటున్నాయన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న వారిపై కేసులు పెడుతూ పోరాటాలను అణచాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, విజయనిర్మల, మద్రిబోయిన అప్పారావు, శ్రీనివాసరావు, చిలకమ్మ, జయశ్రీ, తిరుపతమ్మ, జమలయ్య, గోనెల మురళి, అలవాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు : రమాదేవి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పరిధిలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ. రమాదేవి హెచ్చరించారు. నందిగామలో కొంతమంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తున్నారని, బార్ పర్మిషన్ లేకుండా బార్ కౌంటర్లుగా తెరిచి లూజు మద్యం విక్రయాలు చేస్తున్నారని, ఆయా మద్యం షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ఎంఆర్‌పి కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని, స్టాక్ రిజిష్టర్స్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నందిగామ పట్టణంలో, గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు కుటీర పరిశ్రమలాగా ఉన్నాయని, తక్షణమే బెల్టు షాపులు తీసివేయాలని, లేదంటే దాడులు చేసి పీడీ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. స్థానిక పంచాయతీ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించి సొసైటీ వద్దకు చేరుకున్నారు.. ఛైర్మన్గా కరెడ్ల వెంకట్నారాయణ, సభ్యులుగా ఒరుగు వెంకటేశ్వరరావు, భూక్య కుమారి లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-మైలవరం: పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు మద్దూరు శివన్నారాయణ రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. శివన్నారాయణకు టిడిపి సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా కింద రూ 5 లక్షల మంజూరయ్యాయి. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చెక్ రూపంలో సొమ్మును అందజేశారు.

గురువులకు సత్కారం

ప్రజాశక్తి-గంపలగూడెం: మూడు దశాబ్దాల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించిన సంఘటన ఊటుకూరులో జరిగింది. 1994–95 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు అప్పటి దీప్తి విద్యాలయాన్ని గుర్తు చేసుకున్నారు. దీప్తి విద్యాలయంగా ఆవిర్భవించి, నేడు సిద్ధార్థగా అవతరించిన ఆ విద్యాలయం, ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పేందుకు వేదికైంది. ఈ సందర్భంగా గురువులైన చెరుకూరు కృష్ణారావు, చంద్రాల సత్యనారాయణ, చంద్రం చంద్రశేఖర ఆచారి ఇంగువ శివయ్య కాట్యయ్యలను తదితరులను పూర్వ విద్యార్థులైన రఘురాం (జర్మనీ), గోపాలకృష్ణ, రామకృష్ణ, సుబ్బారావు తదితరులు కమిటీగా ఏర్పడి గురువులను అభినందించి సత్కరించారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : సౌమ్య

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసినందుకు రైతన్నలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతగా నందిగామలో ఆదివారం రాత్రి భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. నందిగామ సాయి అయ్యప్ప దేవాలయం వద్ద ర్యాలీని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్లో సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని చెప్పారు. దీనిలో తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పిఎం కిసాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు జమ చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోట వీరబాబు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల వాసు తదితరులు పాల్గొన్నారు.

క్రోమా స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

క్రోమా నూతన స్టోర్లను మచిలీపట్నం, విజయవాడలో ప్రారంభించినట్లు క్రోమా స్టోర్ రిటైల్ ప్రతినిధి కె.నాగరాజ్ తెలిపారు. నగరంలోని స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రామానాయుడుపేట మచిలీపట్నం వద్ద నూతన స్టోర్ ప్రారంభించామన్నారు. ఇది రాష్ట్రంలో 19వ స్టోర్ అని త్వరలో విజయవాడలో ప్రారంభిస్తామని చెప్పారు. నూతన స్టోర్ ఆవిష్కరణ సందర్భంగా 24 ఆగస్టు వరకు రూ.4 వేల వరకు ఫ్లాట్ తగ్గింపు, 25 ఆగస్టు నుండి 9 సెప్టెంబర్ వరకు రూ.2,500వరకు ఫ్లాట్ తగ్గింపు ఇస్తున్నామని అన్నారు. అంతేకాక ఎంపిక చేసిన వస్తువులపై వడ్డీ లేని ఈఎంఐ సదుపాయం అందుబాటులో ఉందన్నారు.

రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు విష్ణు ప్రియ నగర్‌లో 36 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ 31వ వార్డు కొత్తగా అభివృద్ధి చెందుతున్న వార్డు కనుక దీన్ని మోడల్ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మున్సిపాలిటీ కృషి చేస్తోందని, ఇందులో ప్రజల కోసం ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, పార్కులు, ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం వంటి అన్ని సదుపాయాలను కల్పించనున్నామని, అలాగే ప్రధాన రహదారి విస్తరణ కోసం ఆర్ అండ్ బి మంత్రి తో చర్చలు జరుపుతున్నామని, ఈ రహదారిని సెంటర్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేయబోతున్నామని, స్కూల్ జోన్, అధిక ట్రాఫిక్ ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని విస్తరింపచేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పనులు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో డ్రైనేజ్ పూడికతీత పనులను, మంచినీటి సరఫరా చేసే అంతర్గత పైపులైను పనులను నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సోమవారం పరిశీలించారు . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కనీస మరమ్మత్తులు నోచుకోకుండా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.

వైఎస్సార్ విగ్రహం తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి-నందిగామ: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం తొలగింపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నందిగామ ఆర్డీఓ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు మాట్లాడుతూ నందిగామ పట్టణంలో గాంధీ సెంటర్లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని కావాలనే దురుద్దేశంతో తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంద వజ్రయ్య, వల్లభోయిన గురునాధం, రేపాల మోహనరావు, పాలేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై పోరాడిన వెంకటేశ్వరరావు

సంస్మరణ సభలో బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: 63వ డివిజన్ సిపిఎం సీనియర్ సభ్యులు పొనుగోటి వెంకటేశ్వరరావు సంస్మరణ సభ సింగ్‌నగర్ డాబాకోట్లు వద్ద కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగింది. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో తొలుత పొనుగోటి వెంకటేశ్వరరావు చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కరయ్య పూలమాలలు వేసి నివాళ అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు వృత్తిరీత్యా పాల ఫ్యాక్టరీలో చేస్తున్న కాలంలో కార్మికుల అందరిని సంఘటితం చేసి కార్మిక హక్కులు, కార్మిక సమస్యలపై పోరాడారని అన్నారు. కృష్ణలంకలో నివాసం ఉంటున్న కాలంలో ఆ ప్రాంతంలో ఉన్న స్థానిక ప్రజల సమస్యలపై పోరాడారన్నారు. ప్రభుత్వం కృష్ణలంకలో ఇళ్ళు తొలగించి ప్రత్యామ్నాయంగా రాజీవ్ నగర్‌లో ఇచ్చిన సందర్భంలో కనీస సదుపాయాల కోసం స్థానికులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారని చెప్పారు. కళాకారుడుగా కోలాట దళాలు పదుల సంఖ్యలో కృష్ణలంక, రాజీవ్ నగర్ ప్రాంతాలలో ఏర్పాటు చేసి ప్రదర్శనలు ఇప్పించారని తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సాంస్కృతిక దళాలు ఏర్పాటు చేయడంలోనూ, కళాకారులను తీర్చిదిద్దడంలోనూ వెంకటేశ్వరరావు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎల్.నిర్మల, సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.వెంకటరెడ్డి, జి ఝాన్సీ, రాణి, సిహెచ్ శ్రీనివాస్, చిన్నారావు, బి.రాంబాబు, బి.అమ్ములు, ఎర్రన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు బాబూరావు

ఆదర్శనీయుడు మిక్కిలినేని పాపారావు

- సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-చల్లపల్లి : లక్ష్మీపురం చక్కెర కర్మాగారం కార్మిక నేతగా కార్మికుల సమస్యల కోసం రాజీలేని పోరాటం చేసి, సమాజ అభివృద్ధికి పరితపించిన ఆదర్శనీయుడు మిక్కిలినేని పాపారావు అని ఆయన సేవలను పలువురు కొనియాడారు. కార్మిక రైతు నాయకులు మిక్కిలిలేని పాపారావు సంస్మరణ సభ చల్లపల్లిలోని శారద గ్రాండియర్ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగింది. మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ లక్ష్మీపురం చక్కెర కర్మాగారం మూత పడిన సమయంలో కర్మాగారాన్ని తెరిపించడానికి చేసిన కృషిని, పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిసి ఛైర్మన్ ఐనంపూడి భాను ప్రకాష్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సిపిఎం నేతలు శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా, స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథి డాక్టర్ బి ఆర్ కే ప్రసాద్, ప్రముఖ న్యాయవాది జనసేన నాయకులు మత్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. తొలితగా మిక్కిలిని పాపారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మిక్కిలినేని మధును పరామర్శించి సానుభూతి తెలిపారు

31న కవితల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : డాక్టర్ వి.వి. శోభ స్మారక కవితల పోటీ ఫలితాలను మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ వారణాసి సూర్యకుమారి, భావ తరంగణి ఎడిటర్ భవిష్య సోమవారం మచిలీపట్నంలో విడుదల చేశారు. ప్రపంచశాంతి లేదా దేశభక్తి గురించి మచిలీపట్నం సాహితీ మిత్రులు సంస్థ కవితల పోటీ రాష్ట్రవ్యాప్త ఆన్లైన్ పోటీలను నిర్వహించింది. పోటీకి మొత్తం 64 మంది కవులు వచన కవితలు, పద్యాలు, గేయాలు, మినీ కవితలు పంపారు. ఈ పోటీలలో విజేతలుగా డి నాగజ్యోతి శేఖర్ శిథిల స్వప్నాలు (వచన కవిత) కాకినాడ ప్రథమ బహుమతి 2500 రూ. డా. సూర్యదేవర రవికుమార్ ప్రపంచ శాంతి (పద్యాలు) గుంటూరు ద్వితీయ బహుమతి. 1500 రూ. ఎన్ లహరి (వచన కవిత) శాంతి సౌరభం హైదరాబాద్ తతీయ బహుమతి. 1000 రూ. కోరాడ అప్పలరాజు (వచన కవిత) అమరత్వం అనకాపల్లి ప్రత్యేక బహుమతి. 500 రూ. గండికోట సుధీర్ కుమార్ (వచన కవిత) ఆనందాల విరి నెల్లూరు ప్రత్యేక బహుమతి. 500 ఎంపిక అయ్యారు. విజేతలకు మచిలీపట్నంలో బచ్చుపేట “మహతి” కళా వేదిక మీద ఈ నెల 31 ఉదయం 10 గంటలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు కూడా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

చేనేతలకు శిక్షణా కేంద్రం ఏర్పాటు : మంత్రి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మనిషికి సంస్కృతిని నేర్పిన చేనేత వత్తిని కాపాడుకోవడానికి ప్రభుత్వం నిత్యం తపిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం గ్రామంలో సోమవారం చేనేత కార్మికులతో కలిసి 100 అడుగుల చీరతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చేనేత కాలనీలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేనేత భరోసా ద్వారా ప్రతి సంవత్సరం రూ.25 వేల చొప్పున ఇవ్వబోతున్నామని, అదే సమయంలో త్రిఫ్ట్ ఫండ్ కూడా. పున:ప్రారంభిం చనున్నామన్నారు. చేనేతలను ఆదుకోవడం కోసం ప్రతి శనివారం చేనేత వస్త్రాలు మాత్రమే ధరించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. మన ప్రాంతంలో అత్యంత ప్రజాదారణ కలిగిన కలంకారీ వస్త్రాలకు మార్కెటింగ్ పెంచాలన్నారు. చేనేత రంగంలోకి కొత్త వారు రావడం లేదనీ, యువతకు చేనేతపై శిక్షణ ఇచ్చేందుకు అవసరమైతే ఇక్కడే శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, పిఎ సిఎస్ అధ్యక్షుడు నిరంజన్, కాగిత గోపాలరావు, నాయకులు,పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేయాలి : డిఆర్ఒ

బందరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రతి ఇంటి పై జాతీయ పతాకం ఎగరవేయాలని, స్వదేశీ ఉత్పత్తుల తయారీతో పాటు కొనుగోళ్లు ప్రోత్సహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం హర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నుండి రహదారులు భవనాల అతిథి గహం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు అటునుండి మరల కలెక్టరేట్కు జాతీయ పతాకం చేతబూని జిల్లా అధికారులు, ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున జాతీయ పతాకంతో ర్యాలీలు నిర్వహించి, సెల్ఫీలు తీసుకొని అందుకు సంబంధించిన ఫోటోలను సంబంధిత పోర్టల్ లో నేరుగా అప్లోడ్ చేయడం గానీ లేదా పర్యాటకశాఖ అధికారికి పంపడం కానీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలను ఆగస్టు ఈనెల 15 తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వరకు కొనసాగించాలన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు, పార్కుల వద్ద, కర్మాగారాలు, మాల్స్, వ్యాపార సంస్థలపై జాతీయ పతాకం ఎగురవేయాలన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేసి విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ లు తదితర పోటీలు నిర్వహించాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్ఫీలు తీసికొని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేస్తే కేంద్ర ప్రభుత్వం నుండి ధ్రువీకరణ పత్రం జారీ అవు తుందన్నారు. కెఆర్ఆర్సిఎస్డి సి శ్రీదేవి, మచిలీ పట్నం ఆర్డిఓ స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్ ,డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డి ఆర్ డి ఏ, డ్వామాపిడి లు హరిహరనాద్ శివప్రసాద్ తదితర అధికా రులు ఉద్యోగులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని సోమ వారం మధ్యాహ్నం మచిలీపట్నంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎం వి గోపాలరావు పర్యవేక్షణలో సచివాలయ సిబ్బంది జాతీయ జెండాలు చేతబడి కోనేరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. మచిలీపట్నం పరిధిలోని అన్ని డివిజన్ సచివాలయాల్లో సెల్ఫీ విత్ నేషనల్ ఫ్లాగ్ కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటుమర్రి బాబా ప్రసాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ డివిజన్ కార్పొరేటర్లు రాము ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



పాలఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం వద్ద 2025-26 ఆర్థిక సంవత్సరంలో కృష్ణా మిల్క్ యూనియన్ మొదటి విడత బోనస్ పంపిణీ సోమవారం నిర్వహించారు. నాలుగు నెలలకు సంబంధించిన (ఏప్రియల్ నుండి జూలై వరకు) యూనియన్ 10 శాతం ధర వ్యత్యాసం బోనస్ పంపిణీ కార్యక్రమానికి కష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్ ముఖ్య అతిథిగా హాజరై గుడ్లవల్లేరు క్లస్టర్ పరిధి లోని 98 సంఘాలకు రూ 59,48,519 బోనస్ చెక్కులను పాడి రైతులకు పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కష్ణ గోపినాథ్ , యూనియన్ ట్రస్ట్ సభ్యులు కాగిత జయరామ్, ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకురి వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

క్రీడాయాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్ని క్రీడల కృష్ణా జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు తప్పనిసరిగా క్రీడా యాప్ ను డౌన్లోడ్ చేసుకుని నమోదు కావాలని కృష్ణా జిల్లా క్రీడల అభివద్ధి అధికారిణి కే. ఝాన్సీలక్ష్మి తెలిపారు. ఎంపికైన క్రీడాజట్లు తొలుత జోనల్ స్థాయి లో తరువాత రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాయని చెప్పారు. క్రీడా యాప్ లో నమోదు కాని క్రీడాకారులకు పోటీలలో పాల్గొనే అర్హత ఉండదని తెలిపారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలు అంది స్తోం దని బ్యాంకు కృష్ణాపురం పిఏ సిఎస్ అధ్యక్షులు రాజుల పాటి శ్రీనివాసరావు అన్నా రు. సోమవారం పలువురు రైతులకు కృష్ణాపురం కోపరేటివ్ సొసైటీ ద్వారా యూరియా పంపిణీ చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాపురం సొసైటీ ద్వారా రైతులకు పది టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తంగెళ్లమూడి లీలాబాబు, టిడిపి నాయ కులు బుజ్జి, మాజీ సర్పంచ్ మంటాడ వీరరాఘవులు, విఆర్ఎ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెడనలో రైతుల కృతజ్ఞతా ర్యాలీ

ప్రజాశక్తి-గూడూరు : పెడనలో రైతన్నలు చంద్రన్నా సుఖీభవ అంటూ కథం తొక్కారు. 200 ట్రాక్టర్లతో పెడన పట్టణంలో భారీ ఎత్తున కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. 2024 ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, రైతుల ఖాతాల్లో అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా మొదటి విడతగా రూ.7వేలు జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య ఆధ్వర్యంలో పెడన పట్టణంలోని తోటముల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి పెడన బైపాస్ మీదుగా పెడన టౌన్ మార్కెట్ యార్డ్ వరకు రైతులు తమదైన శైలిలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు అధికారులు, అన్నదాతలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను ఎంఎల్ఎ బోడే ప్రసాద్ సోమవారం పంపిణీ చేశారు. సుమారు 24 లక్షల రూపాయల చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, టిడిపి కంకిపాడు అధ్యక్షులు చిట్టూరి నాగేశ్వరరావు, తాడిగడప మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు అను మోలు ప్రభాకర్, జనసేన నాయకులు ముప్పా రాజా పాల్గొన్నారు.

పిఎసిఎస్‌లకు త్రిమెన్ కమిటీల ఎంపిక

కోడూరు మండలంలోని సొసైటీలకు ఎంపికైన చైర్మన్లు

ప్రజాశక్తి-కోడూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పిఎసిఎస్, సొసైటీ) త్రిసభ్య కమిటీ నియమకానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. కోడూరు మండలంలో 7 సొసైటీలు ఉండగా వాటిలో జనసేనకు 4, టిడిపికి 3 కేటాయిం చారు. కోడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా పూతబోయిన కరుణకుమార్, సభ్యులుగా పూతబోయిన శ్రీనివాసరావు, మల్ల వెంకటేశ్వరరావులను నియమిం చారు. బడేవారిపాలెం సొసైటీ చైర్మన్ గా మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య ను, సభ్యులుగా గాదే భాస్కరరావు, నడకు దుటి రాజగోపాలావు ను నియమించారు. లింగారెడ్డిపాలెం సొసైటీ చైర్మన్ గా కోట సుబ్బారావు, సభ్య లుగా నల్లూరి చిన్న బసవ శంకర్రావు, ఉప్పల వెంకట కోటేశ్వరరావులను నియమి ంచారు. వి.కొత్తపాలెం సొసైటీ చైర్మన్ గా రేపల్లె పిచ్చిశ్వరరావును, సభ్యులుగా రేపల్లె నాగ మల్లేశ్వరరావు, బాదర్ల నాగ మల్లేశ్వరరావులను నియమించారు. విశ్వనాథపల్లి సొసైటీ చైర్మన్ గా టిడిపి సీనియర్ నేత తోట సాంబశివరావును (సాంబయ్య) సభ్యులుగా కైతేపల్లి పానకాలరావు, విశ్వనాథపల్లి వేణు నియమించారు. సాలెంపాలెం సొసైటీ చైర్మన్ గా టిడిపి సీనియర్ నేత కొప్పనాతి సత్యనారాయణ ను, సభ్యులుగా మెండు బ్రహ్మయ్య, కొక్కిలిగడ్డ వరప్రసాద్ లను నియమించారు. ఉల్లిపాలెం సొసైటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బొలిశెట్టి విట్టల్రావును నియమించారు. సభ్య లుగా విశ్వనాథపల్లి ప్రభుదాస్, బడే శ్రీనివాసరావులను నియమించారు.

మోపిదేవి మండలంలో ఆరు సొసైటీలకు చైర్మన్ల నియామకం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలోని ఆరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పిఎసిఎస్ లకు నూతన చైర్పర్సన్ లను ప్రభుత్వం నియమించింది. మోపిదేవి పిఎసిఎస్ చైర్ పర్సన్ గా పరుచూరి శ్రీనివాసరావు నియమితులయ్యారు. సభ్యులుగా కారుమూరి ప్రసాద్, కొలుసు శ్రీనివాసరావు లను నియమించారు. కోసూరు వారి పాలెం పిఎసిఎస్ చైర్పర్సన్ గా కోసూరు నాగమల్లేశ్వరరావు, సభ్యులుగా గొరిపర్తి పిచ్చేశ్వరావు, బడే నాగ బసవయ్య, మేరకనపల్లి చైర్ పర్సన్ గా యర్రం శెట్టి సుబ్బారావు, సభ్యులుగా అంబటి లక్ష్మి, కర్ర వెంకటేశ్వరావు, నాగాయ్యతిప్ప చైర్ పర్సన్‌గా బల్ల సీతారామ ప్రసాద్, సభ్యులుగా రేపల్లె మునీశ్వరరావు, గరికపాటి రాఘవయ్య, కే. కొత్తపాలెం చైర్పర్సన్ గా పోషడపు రత్న గోపాల్, సభ్యులుగా మల్ల వోలు రమేష్ నాంచారయ్య, మాతంగి ప్రసాద్, అడపా వారిపాలెంకు అడపా లతా శ్రీ, సభ్యులుగా కల్లేపల్లి నాంచారయ్య, ఆళ్ల లక్ష్మీలను నియమించింది.

ఎస్‌ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా కుమారస్వామి, వెంకటేశ్వరరావు

ఎస్‌ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎస్‌ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాలు 9, 10 తేదీల్లో కొండపల్లిలో నిర్వహించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. అనంతరం 21 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సిహెచ్.వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా టి.కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా ఎస్.ప్రణయ్, టి.కుమార్‌నాయక్, టి.ప్రణీత, ఎస్‌కె.ఖాజు, సహాయ కార్యదర్శులుగా బి.మాధవ్, వి.షణ్ముఖ, కె.యశస్వినీ దేవి, పెద్దబాబు, జిల్లా కమిటీ సభ్యులుగా ప్రసాద్, ఒజెస్విన్, జ్వాలిత, మోహన్‌కృష్ణ, కావ్య, కుషాల్ కుమార్, నరసింహ, సిద్దు, హస్మి, యశ్వంతీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో కొత్త యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, విద్యార్థుల స్కిల్స్ పెంచడానికి విజయవాడ కేంద్రంగా సైన్స్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ అండ్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్ నిధులు విడుదల చేయాలని, సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. జూనియర్, డిగ్రీ కాలేజీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు.

200 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, పేదల కంటి ఆరోగ్యాన్ని కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం నగరంలోని పటమట నల్లూరువారి కళ్యాణమండపంలో స్పృహాపి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నయనం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని, తొలి అడుగుగా 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలోని పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు స్పృహాప్తి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 200 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్లం ఆపరేషన్లు చేయడంతోపాటు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫింగర్ ప్రింట్ బ్యూరో డీఎస్పీ ఆర్.శివారెడ్డి, స్పృహాప్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వి.భారతీదేవి, అమరావతి ఐ హాస్పిటల్ ఎండీ డా. శైలజ కేతినేని, స్పృహాప్తి బంద సభ్యులు టి.మాధురి, డి.పద్మ, వి.లేపాక్షి, కంటి వైద్య నిపుణులు డా. వేణు పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షునిగా పురుషోత్తం బాధ్యతలు

ప్రజాశక్తి-వత్సవాయి: సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పిఎసిఎస్ సహకార సంఘం అధ్యక్షులు బొల్లం పురుషోత్తం అన్నారు. మండలంలోని మంగొల్లు గ్రామములోని సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షులుగా పురుషోత్తం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ మంగోల్లు, దేశ్ పాలెం, పెదమధుగుపల్లి గ్రామాల రైతులకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సకాలంలో రుణాలు అందించడంలో అందించడంలో తన పాత్ర ఉంటుందన్నారు.

సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కేఎల్‌రావు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం విజయవాడ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం వారు పత్తి, మిరప,మొక్కజొన్న పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ మనోజ్ పూరిగోస్వామి, సస్యరక్షణ అధికారి వి.వీరయ్య చౌదరి, సహాయ సస్యరక్షణ అధికారిని డాక్టర్. టి. ప్రేమ రంజితం, కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్.కే.అచ్యుత్ రాజు, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ఎస్. కష్ణం రాజు మరియు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. మనోజ్ పూరి గోస్వామి శిక్షణ కార్యక్రమము ఆవశ్యకతను వివరించారు. వీరయ్య చౌదరి కీటక నివారణలో రక్షక పంటల ఉపయోగాలను తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభించాలని సత్యబాబు వినతి

ప్రజాశక్తి-విజయవాడ: వన్‌టౌన్‌లోని 50 డివిజన్లో ఎప్పుడో మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, సత్వరమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈమేరకు అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ డి చంద్రశేఖర్‌కు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ...తన డివిజన్ పరిధిలో మంజూరు అయిన వివిధ రకాల వర్క్స్ ఇంకా పనులు ప్రారంభించ లేదని, దీని వలన డివిజన్‌లోని ప్రజలు పలురూపాల్లో ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. పలు సార్లు అధికారులను కోరినా, పిజిఆర్ఎస్‌లో వినతిపత్రాలు అందజేస్తున్నా ఫలితం ఉండటం లేదని అన్నారు. డివిజన్‌లోని రిటైనింగ్ వాల్స్, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులతో పాటు ఆయుర్వేద హాస్పిటల్ అభివద్ధి పనులు, శానిటరీ కార్యాలయం రీడింగ్ రూమ్ అభివద్ధి పనులు, కాలువలు మెట్లు, డ్రైయిన్ల మరమ్మతు పనులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వీటి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. వీటితో పాటు డివిజన్‌లో శానిటేషన్ సిబ్బంది కొరత వలన పారిశుధ్యం నిర్వహణ ఇబ్బందిగా ఉందని, దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని అన్నారు. మరణించిన వారి స్థానంలో . 60 సంవత్సరాల వయస్సుతో నిలిపివేసిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల ను తీసుకునే ప్రక్రియను వెంటనే పూర్తి చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు. లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాములమ్మ , వెంకాయమ్మ ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పని భారాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

చెత్త సేకరణలో ప్రతి రోజు పని భారం పెరిగి కార్మికులపై తీవ్ర ప్రభావం పడుతుందని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా అన్నారు. సోమవారం కుమ్మరిపాలెం సెంటర్ వద్ద ఉన్న శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణలో పారిశుధ్య కార్మికుల మీద పని భారం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. ఎక్కువ పని గంటలు పని చేయిస్తున్నారన్నారు. పని ఒత్తిడి పెరిగి చాలామంది కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. కార్మికుల సంఖ్యను పెంచకుండా ఉన్న కార్మికుల మీద ఒత్తిడి పెంచడం తగదన్నారు. తక్షణం కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం కొండపల్లిలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో జరిగింది. కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఉన్న గ్రామాలలో నుండి కమిటీని ఎన్నిక జరిగింది. క్రైస్తవ సమాజ శ్రేయస్సు కొరకు సంఘాల అభివద్ధి కొరకు కృషి చేస్తామని, క్రైస్తవ సమాజము ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దష్టికి తీసుకు వెళ్తామని స్థానిక నాయకులను కలిసి ఐక్యతతో ముందుకు కొనసాగుతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. నూతన కమిటీ ప్రెసిడెంట్ మున్నంగి పాల్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ పల్లి జాన్ బాబు, సెక్రటరీ కన్నమాల ఇమ్మానుయేలు, జాయింట్ సెక్రటరీ చింతా మోజెస్, ట్రెజరర్ చిలపరపు రత్నబాబు, అడ్వైజర్స్ మట్ట రాజేంద్రప్రసాద్, తాటి ప్రభు కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరు ఎలీషా, అబ్రహం, ఇస్మాయిల్, శ్యాంసుందర్, సుబ్బారావు, స్టీవెన్, ఇస్సాకు, శుభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు భావితరాలకు కానుకలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: మనిషికి ప్రాణాధారమైన ఆక్సిజన్ ను అందించే మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు భావితరానికి మనం అందించే కానుకలు అని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. సుప్రసిద్ధ సామాజిక సేవకుడు, కలాం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పిడికిటి భూపాల్ పుట్టినరోజు సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన సోమవారం కళాశాలలో 400 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భూమి మనకు అందించే వరాల్లో మొక్కలు అత్యంత ప్రధానమైనవన్నారు. అనాలోచితంగా మానవ సమాజం చేస్తున్న మొక్కల నరికివేత కారణంగా ప్రకతిలో అసమతౌల్యం ఏర్పడుతోందన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఇవాళ మనం నాటే మొక్క వందలాది ప్రాణాలకు శ్వాస ఇస్తుందన్నారు. మొక్క పెంచడం అంటే భవిష్యత్తుకు భరోసా ఇవ్వటమే అన్నారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిడికిటి భూపాల్ సౌజన్యంతో కళాశాల ఉద్యానవనంలో 400 మొక్కలు నాటారు. దాదాపు 250 మంది విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసారు. భూపాల్ ను కళాశాల ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.పవన్, ఎం.శాంతిబాబు, ఎం.జయవర్ధన్, ఎన్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు తపోవన్ విద్యార్థులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆలిండియా కరాటే ఛాంపియన్షిప్ హర్యానాలో జరగబోయే పోటీలలో పట్టణంలోని తపోవన్ విద్యాలయం విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సుధీర్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్ మరియు నేషనల్ సెలక్షన్స్ 2025 పోటీలలో తమ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులైన ఆర్ ప్రణయ్ కీర్తన్, అభిషిక్ గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే ఈ పోటీలలో తమ విద్యార్థులు ఎస్ కళ్యాణ్, ఆనంద్ సిల్వర్ మెడల్ మరియు ఎం కార్తికేయ, ఎస్ షణ్ముగ, కేఎస్ మహాదేవ్ రజిత పథకాలను సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను, కరాటే కోచ్ పూజను అభినందించారు.

14న వాలీబాల్ పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ఉత్తర్వులు మేరకు ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్-15 వాలీబాల్ బాలురు, బాలికల జిల్లా సెలక్షన్స్ ఈ నెల 14వ తేదీ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని వాలీబాల్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థులు విద్యార్థులు ఉదయం 9 గంటలకు హాజరవ్వాలని ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ ఎం.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. 2010 జనవరి 1వ తేదీ తర్వాత పుట్టిన వారు మాత్రమే అర్హులని, జనన ధ్రువీకరణ పత్రం, ప్రభుత్వ హాస్పిటల్ లేదా అధికారులచే జారీ చేయబడిన ఇంగ్లీషులో ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని కోరారు.

226 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో పట్టణంలో 13 ,14 వార్డులలో విలియంపేట గ్రీన్ సిటీ మల్లెల కొండయ్య ఇంటి వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 226 మందికి వైద్య సేవలు అందించారు. వారిలో కంటి పరీక్షలు చేయించుకున్న వారు 149 మంది, సాధారణ వైద్యం సేవలు పొందిన వారు 51 మంది, దంత వైద్య సేవలు పొందిన వారు 26 మంది పొందారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జగ్గయ్యపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా నరసింహారావు, మునిసిపల్ కౌన్సిలర్ నకిరికంటి వెంకట్, టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వాహనాల మళ్లింపుతో ట్రాఫిక్ సమస్య

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ నుంచి ముదినేపల్లి రోడ్డులో ఉన్న రైల్వేగేట్ పనుల నిమిత్తం వాహనాలను మళ్లించంతో గుడ్లవల్లేరులో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఈ నెల 9నుంచి 22వ తేదీ వరకు గుడివాడ నుంచి ముదినేపల్లి రోడ్డులో మల్లాయపాలెం వద్దనున్న భీమవరం రైల్వేట్రాక్ మరమ్మతులు జరుగుతున్నాయి. దీనితో ఆ దారిలో ఉన్న గేటును మూసివేయక తప్పలేదు. ఈ కారణంగా వాహనదారులకు ఇబ్బందులు వచ్చాయి. ముదినేపల్లి నుంచి గుడివాడ వైపు కాకుండా గుడ్లవల్లేరు మీదుగా వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. దీనితో గుడ్లవల్లేరులో ట్రాఫిక్ అధికమైంది.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : విద్యార్థులు తమ నేర్చుకున్న విజ్ఞానాన్ని పదిమందితో పంచుకోవడం ద్వారా సమాజానికి చైతన్య దీపికలు కావాలని జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ పి బి సాల్మన్ రాజు అన్నారు. సోమవారం స్థానిక లేడీ యాంప్థిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్తదానంపై అవగాహన పెంచు కొని తల్లిదండ్రులను, తోటి వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీలలో రుద్రపాక ప్రభుత్వ కళాశాల ప్రధమ స్థానం, ఆకునూరు ప్రభుత్వ కళాశాల ద్వితీయ స్థానం ,అవనిగడ్డ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తతీయ స్థానం సాధించారు. ప్రిన్సిపాల్ పి లక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు , జిల్లా నూక్లియర్ మెడికల్ అధికారి డాక్టర్ వేణు గోపాల్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మధుసూదనరావు పాల్గొన్నారు

తపాలా బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం డివిజన్ లోని ప్రజలందరూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ కలిగిన తపాల జీవిత బీమా పాలసీ తీసుకొని ఆర్థికంగా భరోసా పొందాలని సూపరింటెండెంటు బి. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మచిలీపట్నం హెడ్ పోస్ట్ ఆఫీసులో మొవ్వ మండలం అయ్యంకి గ్రామానికి చెందిన రాజులపాటి రాంబాబు అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆయన 3 సంవత్సరాల క్రితం పోస్టు ఆఫీసులో తపాలా జీవిత బీమా పాలసీ తీసుకున్నారు. ఆయన భార్య నాగమణికి రు.4,80,759 చెక్కును, మీర్జా అసద్ అక్బర్ అనారోగ్యంతో మరణించగా తపాలా జీవిత భీమా పథకం కింద రు.3,33,200 చెక్కును నామినీ కులుమ్ జహానికి అందజేసారు. అసిస్టెంటు సూపరింటెండెంటు జే.నాగరాజు, పోస్టుమాస్టర్ అంజిబాబు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

- మంత్రి పయ్యావుల కేశవ్

కల్యాణమండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కేశవ్

ప్రజాశక్తి-ఉంగుటూరు : రాష్ట్రంలోని గ్రామాల అభివద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. హైదరా బాదులోని స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పొట్టిపాడు గ్రామంలో కోటి రూపాయల ఖర్చుతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని సోమవారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి కేశవ్ ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణం ద్వారా గ్రామస్తులు, డాక్టర్ రమేష్ ఇతర గ్రామాలకు స్పూర్తిగా నిలిచారని కొనియాడారు. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ సొంత గ్రామంలో మౌలిక వసతులు కల్పన కోసం కొంత మొత్తాన్ని కేటాయించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అప్పుల సంసారాన్ని ఈదుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణానికి గ్రామంలోని వన్ వే మిషన్ భూమిని ఉచితంగా ఇవ్వగా, స్టార్ హాస్పిటల్ నుండి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గూడపాటి రమేష్ రూ.75 లక్షలు, గ్రామస్తుల నుండి రూ. 25 లక్షలు విరాళాలు గా సేకరించి మొత్తం కోటి రూపాయల వ్యయంతో ఈ కళ్యాణ మండపం నిర్మించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధన రావు, సీతారామస్వామి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో కెడిసిసి బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-చల్లపల్లి : కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం చల్లపల్లి బైపాస్ రోడ్డులో అశోక్ నగర్ వద్ద రూ.కోటి 58 లక్షలతో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ స్వంత భవనం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిధులుగా మంత్రి రవీంద్ర, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ విచ్చేసి నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసలైన రైతులతో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కషి చేస్తోందన్నారు. ఎరువులు అవసరానికి మించి వినియోగించవద్దని రైతులకు సూచించారు. కేంద్రం నుంచి సరఫరా తక్కువగా ఉన్నా రైతుల అవసరాలకు సరిపడా సమకూర్చుతున్నామని తెలిపారు. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నేడు దేశంలో సహకార రంగంలో 3-5 స్థానాల్లో ఉందన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకును దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కషి, పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), ఆప్కాబ్ జనరల్ మేనేజర్ పీఎస్ మణి, కేడీసీసీ బ్యాంకు సీఈఓ ఏ.శ్యాం మనోహర్, ఎంపీపీ కోట విజయ రాధిక, ఏజీఎం బొడ్డు గణేష్ కుమార్, కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ చీఫ్ మేనేజర్ యలవర్తి నగరాజ కుమారి పాల్గొన్నారు.

పెట్టుబడులతోనే రాష్ట్రాభివృద్ధి : దేవినేని ఉమా

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్రానికి అనేక వేల కోట్ల రూపాయలను పెట్టుబడులు తీసుకొని రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేషంగా కృషి చేస్తున్నారని జల వనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివా సరావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో అవనిగడ్డ ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, డిసి చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సోమవారం కళాశాలలో విద్యార్థులు రంగవల్లుల పోటీల లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలను ప్రిన్సిపాల్ దొరబాబు అధ్యాపకులు తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

'మీకోసం'లో సమస్యలు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-గుడివాడ : ప్రజల సమస్యలను సత్వర పరిష్కారానికి మీకోసం ఎంతో ఉపయోగపడుతుందని కృష్ణాజిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫర్వీన్ జహీద్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయంలో మీకోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా అసిస్టెంట్ కలెక్టర్ జహీద్ పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్లకు సమస్యలు తెలుపుతున్న స్థానికులు

సమస్యలను పరిష్కరించండి : ఎంఎల్ఎ

గుడివాడ అభివద్ధికి అన్ని విధాలుగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. గుడివాడ టిడిపి పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, నాయకులు పంద్రాజు సాంబయ్య పాల్గొన్నారు.

ఎఫ్ఎ-1 పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో ఈనెల 14వతారీకు వరకు జరిగే సెల్ఫ్ అసెస్మెంట్ ఎఫ్ ఏ-1 పరీక్షలు సోమవారం ప్రారంభమైయ్యాయి. మండలం లోని 12 గుర్తింపు పొందిన పాఠశాలలు, 46 ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలు, 9 జిల్లా పరిషత్ హై స్కూల్స్, ఒక ఎయిడెడ్ హైస్కూల్, రెండు యూపీ పాఠశాలలు కలిపి 70 పాఠశాలల్లో ఈ పరీక్షలకు.5,194 మంది విద్యార్థులు హాజరైనట్లు, పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

యూరియా సరఫరా చేయాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : రైతులుకు యూరియా, పోటాష్ ఇచ్చి ఆదుకోవాలని రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావుకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూరియా లేక వరి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే ఎకరాకు ఇరవై వేల రూపాయలు ఖర్చు చేశారని, ప్రభుత్వ సహకార సంఘాలు ద్వారా ఎమ్మార్పీ ధరలకే ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, పిన్నింటిబాబ్జి లంకదాసుల అజయ్ గోష్, జి వెంకటేశ్వరావు, జి సాయిబాబు, బోయిన శ్రీనివాసరావు, నరసింహారావు, మల్ల మహేష్ పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఇమ్రాన్

బంగారు కుటుంబాల దత్తత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలపరిధిలో మొత్తం 2,520 "బంగారు కుటుంబాలు"ను మార్గదర్శులు విజయవంతంగా దత్తత తీసుకున్నారని ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ సోమవారం తెలిపారు. మొత్తం 192 మంది మార్గదర్శులు మండలంలోని 17 సచివాలయాల పరిధిలో ఉన్న ప్రతి బంగారు కుటుంబాన్నిదత్తత తీసుకోవడం ద్వారా, ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలులో గుడ్లవల్లేరు మండలం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ విజయానికి కషి చేసిన మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మార్గదర్శులు, సంబంధిత సిబ్బందికి అభినందనలు తెలిపారు.

పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామాల్లోని పేద కుటుంబాలను దత్తత తీసుకోవడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఎమ్మార్వో బి.మురళీకృష్ణ, కోరారు. ఎండిఓ త్రినాథరావు అధ్యక్షతన పి 4 అవగాహన సదస్సు బాపులపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. బాపులపాడు మండలం లో మొత్తం 4083 బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసినట్లు,1929 కుటుంబాలను దత్తత తీసుకొనగా మిగిలిన కుటుంబాలు తీసుకోవాటానికి పారిశ్రామిక వేత్తలు, గ్రామాలలో నాయకులు ముందుకు రావాలని ఎండిఓ త్రినాధ రావు కోరారు. కూటమి ప్రభుత్వ నాయకులను బంగారు కుటుంబాలుగా ఎంపిక అయిన వారికి కనీస అవసరాలు తీర్చేందుకు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకష్ణ, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆలయ స్లాబ్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని గుర్రపు చెరువు వద్ద రూ కోటి 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన ఆలయ స్లాబ్ నిర్మాణ పనులు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసవి మాతకు పూజలు చేసి కాంక్రీట్ వేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆలయ కమిటీ పెద్దలు ఘంటసాల రాజమోహన్రావు(కన్నయ్య), అద్దేపల్లి నాంచారయ్య, చెన్నగిరి అయ్యప్ప, నంబూరి సుబ్ర హ్మణ్యం, నంబూరి వెంకటేశ్వరరావు, విశ్వశెట్టి శేషు, మానేపల్లి వేణు పాల్గొన్నారు

ఆశ వర్కర్లకు టిఎ, డిఎలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ దసరా నవరాత్రులు ఉత్సవాల్లో పాల్గొనే ఆశ వర్కర్లకు టిఎ, డిఎలు ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల కోరారు. ఈ మేరకు యూనియన్ నాయకులతో కలిసి ఆమె జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో ప్రతి సంవత్సరం ఆరోగ్యపరమైన సేవలు అందించేందుకు ఆశ వర్కర్లకు డ్యూటీలు వేస్తున్నారని తెలిపారు. ఆశా వర్కర్లు గౌరవ వేతనం రూ. 10 వేల మీదే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రతిరోజు గుడి వద్దకు డ్యూటీకి రావడం, వెళ్లడం ఆర్థికంగా ఇబ్బందిగా ఉంటుందని ఇప్పటివరకు ఏ సంవత్సరం కూడా వారికి ఎలాంటి ప్రయాణం ఖర్చులు చెల్లించడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జోక్యం చేసుకొని దసరా ఉత్సవాల్లో డ్యూటీలు చేసే ఆశ వర్కర్లకు టీఏ, డీఏలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. టిఎ, డిఎలు చెల్లించిన పక్షంలో వారిని దసరా డ్యూటీ నుండి మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.పద్మ ,ఎం.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ: చందర్లపాడు, జగ్గయ్యపేట జిల్లా పరిషత్ హైస్కూళ్లలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కొంతమంది ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామ సుందరయ్య కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లాలో కొన్ని పాఠశాలల్లో జరిగిన సోషల్ ఆడిట్‌లో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించాలన్నారు. గతంలో కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి షేక్ ఖాజ, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జునరావు, నరసింహ పాల్గొన్నారు.

ఆర్ఆర్ కేబుల్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వైర్లు , కేబుల్‌ల తయారీలో అగ్రగామి ఆర్ఆర్ కేబుల్, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న విద్యుత్ లోడ్‌లకు అనుగుణంగా నూతన ఉత్పత్తులు మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ కబ్రా అన్నారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. గృహాలు మౌలిక సదుపాయాల అభివృద్ధి చెందుతున్న డిమాండ్‌లను పరిష్కరించడానికి రూపొందించిన తదుపరి తరం వైర్ సొల్యూషన్‌ల శ్రేణిని స్వీకరించినట్లు తెలిపారు. కొత్త ఉత్పత్తి శ్రేణిలో ఫ్లేమెక్స్ హెచ్ఆర్ ప్లస్ ఎఫ్ఆర్, ఎస్ ఉపెరెక్స్ గ్రీన్ హెచ్ఆర్ ప్లస్ ఎఫ్ఆర్, ఎస్ ఫైరెక్స్ ఎల్ఎస్ఓహెచ్-ఈబీఎక్స్ఎల్ నూతన ఉత్పత్తుల ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కటి విభిన్న అనువర్తనాల్లో అత్యుత్తమ భద్రత, పనితీరు, స్థిరత్వాన్ని అందించడానికి ఇంజనీరింగ్ చేయబడ్డాయని అన్నారు. తమ కొత్త శ్రేణి నేటి డిమాండ్‌ల కోసం మాత్రమే కాకుండా, రేపటి సవాళ్లను ఊహించడానికి, అధిక ఉష్ణోగ్రతలు, భారీ విద్యుత్ లోడ్‌ల నుండి ఎక్కువ భద్రత, పర్యావరణ బాధ్యత వరకు నిర్మించబడిందని ఆయన పేర్కొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

హర్ ఘర్ తిరంగా ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రతి మదిలో, ప్రతి ఇంటిపైనా దేశభక్తిని చాటిచెప్పేలా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోందని, ప్రతి గుండె ఉప్పొంగేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పంద్రాగస్టు వేడుకలకు సిద్ధమవుతున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయవాడ ఓల్డ్ జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సరిహద్దుల్లో వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని, ఆపరేషన్ సింధూర్ దేశ సత్తాను చాటిచెప్పిందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ దేశ సమగ్రాభివద్ధిలో కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ నేడు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలితమని, స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నో రంగాల్లో ముందుకెళ్లామని అన్నారు. దేశభక్తితో దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ సమష్టిగా ముందడుగు వేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ప్రగతి పథంలో వడివడిగా ముందడుగు వేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య,

జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా.డి.చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా వాలీబాల్ టోర్నీ ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ సిద్ధార్థ విద్యాసంస్థలు యువతరం నైపుణ్యాలను పెంపొందిస్తూ వివిధ రంగాల్లో రాణించగలిగేలా తర్ఫీదిస్తున్నాయని విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం విజయవాడలోని పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈ నెల 14 వరకూ జరిగే ఆలిండియా ఇన్విటేషనల్ వాలీబాల్ టోర్నమెంటు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు ఎం. రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనైనా, క్రీడల్లోనైనా ఏకగ్రత నిలపాలని, జీవితంలో క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, జాతీయ క్రీడాకారులు పివి రమణ (పివి సింధు తండ్రి), జి. ప్రదీప్ లను అధ్యక్షులు రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీ నిమ్మగడ్డ లలిత ప్రసాద్, ప్రిన్సిపాల్స్ డా.మేకా రమేష్, సీహెచ్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వి.బాబూరావు తదితరులు సత్కరించారు. ఎస్‌ఆర్‌ఎం ఇసా-చెన్నై జట్టుతో బిషప్ మోర్ (కేరళ), సిద్ధార్థ అకాడమీ జట్టు హోలీ గ్రేస్ టీంతో కార్పాగం కోయింబత్తూర్ టీమ్ తో సాయి-గుజరాత్, లయోలా చెన్నైతో సాయి-త్రివేంద్రం జట్లు మొదటిరోజు వాలీబాల్ టోర్నమెంట్ (స్త్రీ పురుష) ఆట కొనసాగించాయి.

గుడివాడలో బాలుడి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరులోని నవోదయ కోచింగ్ సెంటర్‌కు వచ్చి అదశ్యమైన విద్యార్థి గుడివాడలో లభ్యమయ్యాడు. దీనికి సంబంధించి ఎస్ఐ సత్య నారాయణ తెలిపిన వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తాళ్ళపెంట గ్రామానికి చెందిన పసుపులేటి నాగ శ్రీనివాసరావు కుమారుడు రుద్ర సాయితేజ నవోదయ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశానికి తిరువూరులోని కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్నాడు. సోమవారం ఉదయం కోచింగ్ సెంటర్‌కు ఇంటి నుండి ఆటోలో తిరువూరు బయలుదేరాడు. సమయం మించిపోయినా కోచింగ్‌కు రాకపోవడంతో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు బాలుడు తండ్రికి ఫోన్ చేశారు. దీంతో తన కుమారుడు కనిపించటంలేదని ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి సిబ్బందితో కలిసి దర్యాప్తు ప్రారంభించగా గుడివాడలో ఉన్నాడని తెలుసుకుని సిబ్బంది బాలుడు కోసం వెళ్లారు. కోచింగ్ సెంటర్ కు వెళ్లటం ఇష్టం లేక గుడివాడలో ఉన్న అమ్మమ్మ ఇంటికి వెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఫోన్లపై ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శాంసంగ్ ఇటీవల ప్రారంభించిన గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈపై ఉత్తేజకరమైన పరిమితకాల ఆఫర్లను అందిస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి బి.శ్రీనివాసన్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కొత్త ఆఫర్లతో రూ.12 వేల వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్ పొందవచ్చన్నారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 కేవలం రూ. 97,999కే లభిస్తుందని, అదేవిధంగా రూ.10 వేల వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్ ఉంటుందని అన్నారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ కేవలం రూ.85999కే లభిస్తుందన్నారు గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ కొనుగోలు చేయాలనుకునే వినియోగదారుల కోసం ఈ డీల్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి, బ్యాంక్ క్యాష్‌బ్యాక్, అప్‌గ్రేడ్ బోనస్ ఆఫర్‌లను 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్‌తో కలిపి పొందవచ్చని తెలిపారు.

ఆయుష్‌లో అందుబాటులో డాక్ బాక్స్ వైద్యం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: క్లిష్టతర వైద్య విధానంలో అందించడానికి డాక్ బాక్స్ పరిజ్ఞానం దోహదపడుతుందని ఆయుష్ హాస్పిటల్స్ చైర్మన్ వై. రమేష్ బాబు తెలిపారు. డాక్ బాక్స్ పరిజ్ఞానంను రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఆయుష్ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఆస్పత్రిలోని ప్రతీ విభాగంలో సంక్లిష్ట రోగులకు డాక్ బాక్స్ అమర్చితే పర్యవేక్షణ, భద్రత పెరుగుతుందన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు ఎక్కడి నుంచైనా పర్యవేక్షించే సౌకర్యం డాక్ బాక్స్ ద్వారా కలుగుతుందన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఆమెరికా కేర్ ఫ్లూయెన్స్ సహకారంతో 'డాక్ బాక్స్' పరిజ్ఞానాన్ని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయుష్ హాస్పిటల్స్ చైర్మన్ వై. రమేష్ బాబు విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో కత్రిమ మేధ సాంకేతికతో అద్భుతాలు సష్టిస్తున్న నేపథ్యంలో వైద్య రంగంలోనూ మానవాళి ఆరోగ్య రక్షణ వ్యవస్థలో ఆధునిక సాంకేతికత రియల్టైం పేరుతో మెరుగైన చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. ఆస్పత్రిలోని ప్రతీ విభాగంలో సంక్లిష్ట రోగులకు డాక్ బాక్స్ అమర్చితే పర్యవేక్షణ, భద్రత పెరుగుతుందన్నారు. ఆస్పత్రిలోని ప్రతీ విభాగంలో సంక్లిష్ట రోగులకు డాక్ బాక్స్ అమర్చితే పర్యవేక్షణ, భద్రత పెరుగుతుందన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు ఎక్కడి నుంచైనా పర్యవేక్షించే సౌకర్యం డాక్ బాక్స్ ద్వారా కలుగుతుందన్నారు. డాక్ బాక్స్ పరిజ్ఞానంను రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఆయుష్ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఆస్పత్రిలోని 5 విభాగాల్లో 5 డాక్ బాక్సు ఏర్పాటు చేశామన్నారు. ఆస్పత్రిలోని మొత్తం పడకల్లో 70శాతం క్రిటికల్ కేర్ రోగుల భద్రత అంచెలంచెలుగా అందివ్వనున్నామన్నారు. ఆమెరికా సంస్థ డాక్ బాక్స్ సహ వ్యవస్థాపకులు లాయిడ్ విలియమ్స్ మాట్లాడుతూ కత్రిమ మేధ సాయంతో అందించే ఆధునిక సాంకేతికతను ఆయుష్ ఆస్పత్రి అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ పరికరం ద్వారా క్షణాల్లో నిర్ణయాలను వైద్యులు తీసుకునే

డాక్‌బాక్స్ వైద్యాన్ని ప్రారంభిస్తున్న రమేష్‌బాబు

అవకాశం ఉంటుందన్నారు. రోగుల అత్యవసర డేటా అంతా ఒకే చోట నిక్షిప్తం కావడంతో వైద్యులకు వెంటనే వైద్య చికిత్సలు అందించే వీలుంటుందన్నారు. దీని ద్వారా మరణాల రేటు తగ్గించవచ్చన్నారు. ఆస్పత్రి నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ పీఎస్ఎస్ చౌదరి మాట్లాడుతూ ఆధునిక డాక్ బాక్స్ వ్యవస్థతో రోగికి తక్కువ తప్పిదాలతో మెరుగైన వైద్యం అందించే వీలుందన్నారు. వెంటిలేటర్పై ఉన్న రోగులకు డాక్ బాక్స్ మానటరింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి పరిపాలన అధికారి మేడా జయలక్ష్మి, వైద్యులు, క్రిటికల్ కేర్ నిపుణులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రతినిధులు, బయో మెడికల్ నిపుణులు, ఐటి నిపుణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.